యువత అన్ని రంగాలలో ముందుండాలి

ఇల్లెందు: మాట్లాడుతున్న దంతాల ఆనంద్

ఇల్లెందు, జనవరి 12: యువత అన్ని రంగాలలో ముందుండాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ నోటరీ లాయర్ దంతాల ఆనంద్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం ఇల్లెందు పట్టణం బ్లాక్ డైమండ్ జేకే కాలనీ, సింగరేణి గ్రౌండ్ డైమండ్ జేకే కాలనీ సింగరేణి గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆత్మవిశ్వాసం కలిగి వివేకానంద చూపిన బాటలో సాగాలని, అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. అనంతరం సభ్యులు ఆనంద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ జక్కుల శంకర్, సతీశ్ ఖండేల్వాల్, అప్పలరాజు, విశ్వనాథం, అయితీ విశ్వేశ్వరరావు, రాజయ్య, దాస్యం సురేందర్ పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం: ఆర్టీవో కార్యాలయంలో వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

భద్రాచలం, జనవరి 12: స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆర్టీవో కార్యాలయంలో రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావులు వివేకానంద చిత్రపటంకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో వివేకానంద ఎంతో స్ఫూర్తినింపారని, ఆయన చూపిన మార్గం అందరికి మార్గదర్శకమన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు గగ్గూరి బాలకృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు జానీ, దుర్గాస్వీట్స్ అధినేత బిర్రు సుధాకర్‌ల ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవాన్ని నిర్వహించారు.

కొత్తగూడెం టౌన్‌లో..

కొత్తగూడెం టౌన్: నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

కొత్తగూడెం టౌన్, జనవరి 12: బార్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ.. వివేకానంద జయంతి, దేశ యువత దినోత్సవాన్ని అత్యంత గౌరవంతో జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద జీవితం, తత్వాలు, సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. తోట మల్లేశ్వరరావు, సాధిక్ పాషా, నల్లమల ప్రతిభ, ప్రవీణ్‌కుమార్, దూదిపాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్: వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ సుబ్రహ్మణ్యం

అశ్వారావుపేట రూరల్, జనవరి 12 : వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్‌లోని వివేకానంద విగ్రహం వద్ద జెండాను కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ వి సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలదండలు వేశారు. వక్తలు మాట్లాడుతూ యువత వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నేత రవికుమార్, జూపల్లి రమేష్, నిర్మల పుల్లారావు, ఎస్సై యయాతి రాజు, శేషుబాబు, చలపతి, సత్యనారాయణచౌదరి, వాసవి క్లబ్, లయన్స్‌క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

పాల్వంచలో..

పాల్వంచ, జనవరి 12: వివేకానంద జయంతిని ఆదివారం స్థానిక కిన్నెరసానిలో, శ్రీనివాసనగర్ కాలనీలో జాతీయ యువజన దినోత్సవంగా యువకులు జరుపుకున్నారు. ఆర్చరీ పోటీలు జరిగాయి.

రేవంత్.. డప్పుల స్వాగతం కావాలా?: ఎమ్మార్పీఎస్

డప్పు కొడుతూ నిరసన తెలుపుతున్న నాయకులు

రామవరం, జనవరి 12: 'సీఎం రేవంత్‌రెడ్డీ.. డప్పుల స్వాగతం కావాలా?' అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేయాలని చూస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. 'స్వాగత డప్పులు కావాలో.. చావు డప్పులు కావాలో నిర్ణయించుకోవాలని సూచించారు. వచ్చే నెల 7న హైదరాబాద్‌లో జరిగే 'లక్ష డప్పులు – వేల గొంతుకల'తో 'హలో మాదిగ – చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లో ఆదివారం సంఘం నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొంకటి కృష్ణ మాట్లాడారు. లక్ష్మీనారాయణ, గూడెల్లి యాకయ్య, గోపాకరపు శ్రీరాములు, రాసపల్లి రాజేంద్రప్రసాద్, సంజీవ్, అశోక్, కిశోర్, వెంకటస్వామి, పొనగంటి అంకుశ్, శేఖర్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11 నుంచి రెక్కల రామక్క జాతర

ఆళ్లపల్లి, జనవరి 12: మండలంలోని మర్కోడు పంచాయితీ పెద్దురు గ్రామంలో ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆళ్లపల్లి మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం రెక్కల రామక్క ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కొమరం వంశీయుల ఆరాధ్యదైవం అయిన రెక్కల రామక్క జాతరను మాఘమాసంలో నిర్వహించేందుకు కొమరం వంశీయులు నిర్ణయిస్తారన్నారు. జాతరకు కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీ కొమరం వంశీయులు, భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటి సభ్యులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కొరం సురేందర్, ఏఈవో లక్ష్మణరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, మాజీ సర్పంచులు కొమరం శంకర్‌బాబు, నర్సింహారావు, అబ్బయ్య, కాంతారావు, వెంకట కృష్ణ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడరు

అశ్వాపురం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు,

దుమ్ముగూడెం, జనవరి 12: ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో లోపాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతూ భౌతిక దాడులకు దిగుతోందని బీఆర్ఎస్ మండల కన్వీనరు, కోకన్వీనర్లు కణితి రాముడు, ఎండీ జానీపాషా అన్నారు. ఆదివారం లక్ష్మీ నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ హైదరాబాద్‌ను ఐటీ రంగాన్ని ప్రపంచస్థాయిలో నిలిపేందుకు ఈ ఫార్ములా రేసింగ్ లాంటి పోటీలను హైదరాబాద్‌లో నిర్వహిస్తే అక్రమ కేసులు అరెస్టులతో ఇప్పుడు భయపెడుతున్నారని, ఇలాంటి పరికి పంద చర్యలను ప్రజలు క్షమించరని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లి వెంకట్రావు, కాల్వ పూర్ణయ్య, సీతారాం, భూక్యా చందు, మడకం రామారావు, కణితి లక్ష్మణ్, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, జీల కర్ర గంగరాజు, బానోత్ నగేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

అశ్వాపురం, జనవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ యూత్ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకనే కాంగ్రెస్ నాయకులు దాడులకు తెగబడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ పార్టీ ఆఫీసులపై దాడికి దిగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో కుంచబట్ల వీరభద్రం, మర్రి మల్లారెడ్డి, సుధీర్, సూదిరెడ్డి గోపిరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, నక్కబోయిన పాపారావు, చుంచు రామ్మూర్తి పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

మణుగూరు టౌన్, జనవరి 12: తాము అధికారంలో ఉన్నామని, ఏం చేసినా చెల్లుతుందిలే అనే అహంకారంతో కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడటం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని మణుగూరు భగత్‌సింగ్ నగర్ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడులకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలవికాని హామీలు ఇచ్చి ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, నాయకులు బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, ఎస్‌కే జావీద్ పాషా, ఉప్పుతల రామారావు, బర్ల సురేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిపట్ల ఖండన

టేకులపల్లి, జనవరి12: భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ అన్నారు. ఆదివారం టేకులపల్లిలో ఆయన మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రంలో ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై, పార్టీ కార్యాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

భద్రాచలం: బహుమతులు అందజేస్తున్న వైద్యులు, అశ్వారావుపేట టౌన్: బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు, రామవరం: ముగ్గులు వేస్తున్న మహిళలు

ముగ్గు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

అశ్వారావుపేట టౌన్, జనవరి 12 : సంక్రాతి పండుగను పురస్కరించుకుని మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని, ఇటువంటి పోటీల వల్ల నూతనోత్సాహం పెంపొందుతుందన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జూపల్లి రమేశ్, ప్రమోద్, సత్యనారాయణ, ఏసుబాబు, గోపాలకృష్ణ, నాగబాబు, రామస్వామి, రాధ, భవాని పాల్గొన్నారు.

భద్రాచలంలో..

భద్రాచలం, జనవరి 12: పట్టణంలోని గొల్లబజార్‌లో ఆదివారం శ్రీమతి బండారు తులసి స్మారక ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పీ.అనూష, డాక్టర్ ఎం.సింధూజ బహుమతులు అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సీ హెచ్ రామలింగేశ్వరరావు, కే.లక్ష్మి, అపర్ణ, పీ.సునీత, బండారు శరత్‌బాబు, బండారు సరస్వతి, జీ.పద్మావతి, విశాలాక్షి, సీహెచ్ మంజుల, ధనలక్ష్మి, డీ.అక్షయ పాల్గొన్నారు.

రామవరం, చుంచుపల్లిలో..

రామవరం/ చుంచుపల్లి, జనవరి 12: వివిధ సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో కొత్తగూడెం, చుంచుల్లిలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ రామవరం ఆరో వార్డు పాత పోస్టాఫీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కమ్మసేవాసమితి ఆధ్వర్యంలో చుంచుపల్లి విద్యానగర్ కాలనీలోని నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఇంటర్‌మీడియట్ భద్రాద్రి జిల్లా నోడల్ అధికారి సులోచనారాణి బహుమతులు ప్రదానం చేశారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, జనవరి 12: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పుణ్య నాయక్, బొడ్డుపల్లి బ్రహ్మచారి, బానోత్ సక్రు, శ్రీనివాస్, బోడ సరిత, మోహన్ రావు, మౌలాన, సత్యనారాయణ పాల్గొన్నారు.

చుంచుపల్లి: బహుమతులు అందజేస్తున్న ఇంటర్ నోడల్అధికారి సులోచనారాణి, అశ్వారావుపేట టౌన్‌లో.., టేకులపల్లి: బహుమతులు అందజేస్తున్న పుణ్యనాయక్

డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి

చంద్రుగొండ/ అశ్వారావుపేట, జనవరి 12 : చంద్రుగొండ–జూలూరుపాడు రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం డ్రైనేజీ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా అశ్వారావుపేట పట్టణంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని సూచించారు. ఆయన వెంట అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి రమేష్ ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

అన్నపురెడ్డిపల్లి, జనవరి 12 : యువత క్రీడల్లో రాణించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం తాటి బుచ్చన్నగూడెంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధారుఢ్యం చేకూరుతుందన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

టేకులపల్లి, జనవరి 12: గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం మండలంలోని కోయగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇంటి వద్ద ఆవిష్కరించారు. గిరిజన ఉద్యోగులు నూతన ఉత్సాహంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాదావత్ శ్రీను, జాటోత్ వీరన్న, దేవిసింగ్, శ్రీను, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బూర్గంపహాడ్, జనవరి 12: బూర్గంపహాడ్ యూసఫ్ యూత్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్‌లో నిర్వహిస్తున్న యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్– 2025 క్రికెట్ పోటీలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పాయం పరిచయం చేసుకున్నారు. బూర్గంపాడు యూత్ సభ్యులను అభినందించారు.

దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 12: మండలంలోని గిరిజన గ్రామమైన క్రాంతినగర్‌లో గిరిజనులకు దుప్పట్లు, దుస్తులు, స్నాక్స్‌ను హ్యాపీ టు హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం పంపిణీ చేశారు. వినయ్, మనీష్, నవీన్, లెంటిల్, మౌనిష్, గంగ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణపుష్పార్చన

నిత్యకల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జనవరి 12: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆ లయం ఆదివా రం వరుస సెలవుదినాలు రావడంతో భక్తులతో కిక్కిరిసింది. భక్తులు తెల్లవారుజాము నుంచే పవిత్ర గోదావరి నదిలో స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతరాలయంలో స్వామి వారికి అభిషేకం, పుష్పార్చన నిర్వహించా రు. ఇతర ఆర్జిత సేవలను రద్దు చేసి భక్తుల దర్శనాలకు అనుమతించారు. స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యహవచనం, కంకణదారణ, జీలకర్రబెల్లం, మాం గల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. దేవస్థానంలో అన్నదాన పథకానికి రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన మారెళ్ల వెంకట అనిల్‌కుమార్ నమిత దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు.

రామయ్యకు రాపత్తు సేవ

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా ఆదివారం బ్రిడ్జి రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో రాపత్తు సేవ నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ డాక్టర్ సుదర్శన్, ఆలయ అర్చకులు రామాలయానికి వెళ్లి శ్రీ సీతారామచంద్రస్వామిని మేళతాళాలు, భాజభజంత్రీల నడుమ ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమిష్టి సహకారంతో ఏకాదశి వేడుకలు విజయవంతం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాల నిర్వహణ అందరి సమిష్టి విజయమని దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాచలంలోని చిత్రకూట మండపంలో ఆదివారం భద్రాచలంకు చెందిన జర్నలిస్టులకు వేద ఆశీర్వచనం అందజేసి నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో భవానీరామకృష్ణ, వైదిక సిబ్బంది పాల్గొన్నారు.

నేటి గిరిజన దర్బారు రద్దు

భద్రాచలం, జనవరి 12: బోగి పండుగ సందర్భంగా సోమవారం నిర్వహించే గిరిజన దర్బారును రద్దు చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో బీ.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

అశ్వారావుపేట(ములకలపల్లి), జనవరి 12 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అమలు చేయాలని సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించి చట్టం చేయాలని కోరారు. సమావేశంలో శ్రీరాములు, రవికుమార్, ఆదినారాయణ, లక్ష్మీనర్సయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, భద్రం, వినోద్ పాల్గొన్నారు.

ఎకో పార్కును చూద్దము రారండి..!

ఎకో పార్క్

రామవరం, జనవరి 12: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసీ ఎకో పార్కును సందర్శించేందుకు అందరూ రావొచ్చంటూ ఏరియా జీఎం శాలెంరాజు ఒక ప్రకటనలో ఆహ్వానించారు. ఈ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు జారుడు బల్ల, ఉయ్యాల, ఊగుడు బల్ల వంటి ఆట వస్తువులు ఉన్నాయని తెలిపారు. బటర్‌ఫ్లై పార్క్, బయో డైవర్సిటీ పార్క్, హనీ బీ కీపింగ్, బుద్ధవనం, తాళ్ల వనం, బర్డ్ వాచింగ్ టవర్, వీక్షకులు సేద తీరడానికి గుడిసె తదితరాలను సిద్ధం చేసినట్లు వివరించారు.

వేగ నియంత్రణకు చర్యలు

స్టీల్ రాడ్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై రవికుమార్

చుంచుపల్లి, జనవరి 12: స్థానిక విద్యానగర్ కాలనీ నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు ఉన్న జాతీయ రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటున్నది. ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని చుంచుపల్లి ఎస్సై రవికుమార్ ఆదివారం విద్యానగర్ పంచాయతీలోని జీవీ మాల్, బృందావనం, బైపాస్ రోడ్డు వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రోడ్డుకు అడ్డంగా స్టీల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయించారు. ఇవి స్పీడ్ బ్రేకర్స్‌లా పనిచేస్తాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

యువకుడి ఆత్మహత్య

పాల్వంచ, జనవరి 12: ఓ యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు... కరకవాగు గ్రామానికి చెందిన యువకుడైన జాలహరి.. తాపీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతడు మద్యానికి బానిసగా మారాడు. దీంతో, భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. మద్యం మానకపోవడంతో ఆమె ఇటీవల తన పుట్టింటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 11న కరవాగులోని తన సొంత పొలంలో అతడు పురుగు మందు తాగి ఇంటికి వచ్చాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడు శ్రీనుకు తెలిపాడు. అతడు, స్థానికుల సాయంతో హరిని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించాడు. పరిస్థితి విషమించింది. ఈ సమాచారంతో భార్య అంజలి వెంటనే వచ్చి, భర్తను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించింది. అతడు అక్కడే ఆదివారం మృతి చెందాడు. భార్య అంజలి ఫిర్యాదుతో కేసును ఎస్సై రాఘవయ్య దర్యాప్తు చేస్తున్నారు.

డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

ఇల్లెందు రూరల్, జనవరి 12: డీసీఎం వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన పట్టణంలో ఆదివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఎట్టి నరేశ్ (33) లచ్చగూడెం నుంచి ద్విచక్రవాహనంపై ఇల్లెందుకు నిత్యావసర సరుకుల కొనేందుకు వస్తున్నాడు. జెండాలవాగు సమీపంలో మూలమలుపు వద్ద ఇల్లెందు నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో నరేశ్ తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య ప్రవంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట(ములకలపల్లి), జనవరి 12 : కోడిపందేల స్థావరంపై దాడి చేసిన పోలీసులు పలువురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ములకలపల్లి మండలం గుండాలపాడు సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో దాడి చేశారు. దాడిలో 8మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2 వేలు నగదు, 4 కోడిపుంజులు, 2 సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జూదరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దాడిలో సిబ్బంది తిరుపతి, ధర్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు నివాళి

టేకులపల్లి, జనవరి 12: మండలంలోని బేతంపూడి గ్రామ ప